# MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE
## (UGC - AUTONOMOUS)

**Report on**
**Interactive Session**
**on**
**Moving towards the Nature**
**Organized by NSS Cell**
**9 November 2017**




**Submitted by: Dr. K.V. Raaju, NSS Program Officer**

We know that the natural environment provides us with a wide range of 'ecosystem services': all the things that people need and want that come from the natural world in which human beings are a part. We receive provisioning services (food, fire, energy, drinking water, building materials, natural medicine)

Madanapalle Institute Technology & Science as a part of CSR took initiation in organizing the program "MOVING TOWARDS NATURE". On 9th November 2017, all the staff and students assembled in MBA seminar hall at 3.30.

Dr. K. V. Raaju, NSS Program Officer started the program with the quote – 'Study nature, Stay close to the nature.' He talked on *Panchabhootalu* and also on birth and death in nature.

Program officer invited the Principal Dr. C. Yuvaraj, M.C. Venkat Prasad, Founder of Prakruti vanam, Madanapalle,and Sri Shivam, Philosopher (follower of Ziddu Krishnamurty)on to the stage. The program started with lightening of lamp and prayer. Voice support was given by Joshi, Professor, dept. of ME. Principal addressed the gathering with great words - importance of life, nature, and water.

M.C. Venkat Prasad demonstrated by testing RO water, municipal water, Cane water, Rain water, to calculate the percentage of Minerals. He told good water or soft drink should have more than 100 percent minerals. He proved that even KENLEY water does not have good quantity of minerals. He invited staff members to come to the stage and test it. Mr. Joshi participated in testing. He invited all the people to "PRAKRUTI VANAM". He also expressed, 'Nature works as a medicine to improve the health of the people'. Then, Sri Shivam in his talk expressed, 'Nature is power. Respect nature and move towards nature'. Staff and students interacted with the speakers. The program was a grand success.

## Paper Clips:



ప్రకృతిని పరిరక్షించకపోతే
# మానవాళికి మనుగడ లేదు

జ్యోతి ప్రజ్వలనతో సమావేశాన్ని ప్రారంభిస్తున్న ప్రసాద్

**ప్రకృతి వన వ్యవస్థాపకుడు ఎంసీజీ ప్రసాద్**

**కురబలకోట:** ప్రకృతిని పరిరక్షించకపోతే మానవాళి మనుగడ ప్రశ్నార్థకమవుతుందని ప్రకృతివన వ్యవస్థాపకుడు ఎంసీజీ ప్రసాద్, శివరాంలు పేర్కొన్నారు. మండలంలోని అంగళ్లులో మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం 'మూవింగ్ టవర్డ్స్ ది నేచర్ ' అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రకృతి సహజసిద్ధమైదని దీనిపై ఆధారపడి ఎన్నో జీవరాసులు జీవనం కొనసాగిస్తున్నాయన్నారు. జీవుల ఎదుగుదలకు పంచభూతాలు ఎంతో అవసరమన్నారు. అయితే పర్యావరణాన్ని కాలుష్యం చేయడంతో పంచభూతాలు పురోగతిని కోల్పోతున్నాయన్నారు. దీంతో అనేక రకాల విపత్తులకు మానవులు గురవుతున్నారన్నారు. వీటి పర్యవేక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అలాగే సహజసిద్ధంగా లభించే ఆహారాన్ని తీసుకోవడంతో సంపూర్ణారోగ్యం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మిట్స్ ప్రిన్సిపాల్ యువరాజ్, వైస్‌ప్రిన్సిపాల్ సదాశివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Fri, 10 November 2017
epaper.andhrajyothy.com//c/23590387



# "మూవింగ్ టూవర్డ్స్ ది నేచర్"పై మిట్స్ కళాశాలలో అవగాహన సదస్సు

**మదనపల్లి రూరల్, నవంబర్ 9 (తరంగం ప్రతినిధి) :** అంగళ్లు సమీపంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల నందు మూవింగ్ టూవర్డ్స్ ది నేచర్ అను అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రకృతివనం వ్యవస్థాపకుడు ఎం.సి.వి.ప్రసాద్ మరియు శివరాంలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముందుగా శివరాం మాట్లాడుతూ ప్రకృతి అనేది ఎంతో సహజసిద్ధమైనదని, ఈ ప్రకృతి మీద ఆధారపడి ఎన్నో జీవరాశులు తమ జీవనాన్ని కొనసాగిస్తున్నాయని వారు పేర్కొన్నారు. తరువాత ఎం.సి.వి.ప్రసాద్ మాట్లాడుతూ ప్రకృతిలోని పంచభూతాలు జీవరాశి ఎదుగుదలకు ఎంతో ముఖ్యమని వారు పేర్కొన్నారు. ఈ పంచభూతాలైన గాలి, నీరు, అగ్ని, భూమి మరియు ఆకాశం ఇవన్నీ ప్రస్తుత కాలంలో మానవుని ఎదుగుదలకు చాలా అవసరమన్నారు. కానీ మానవుడు ఈ పంచభూతాలకు అనుగుణంగా వీటిని కాలుష్యం చేస్తున్నారని దీనివలన ప్రకృతి, ప్రతిజీవరాశి, మానవుడు అనేక రోగాలకు గురై తమ జీవితాన్ని కోల్పోతున్నారన్నారు. ప్రస్తుతం మనకు లభించే గాలి, నీరు, సహజసిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. కలుషితరహిత ప్రపంచాన్ని చూడాలని పిలుపునిచ్చారు.

# MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE
## (UGC - AUTONOMOUS)

## 'మూవింగ్ టు వర్డ్స్ ద నేచర్'పై అవగాహన

**ప్రజాశక్తి- కురబలకోట** : అంగళ్ళు మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల నందు మూవింగ్ టువర్డ్స్ ద నేచర్ అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రకృతి వన వ్యవస్థాపకుడు ఎం.సి.వి.ప్రసాద్, ఫిలాసపర్ శివరామ్‌లు హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతి అనేది ఎంతో సహజసిద్ధమైనదని ప్రకృతిమీద ఆధారపడి ఎన్నో జీవరాశులు తమ జీవనాన్ని కొనసాగిస్తున్నాయని తెలిపారు. ప్రకృతిలోని పంచ బూతాలు జీవరాశుల ఎదుగుదలకు ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. పంచబూతాలైన గాలి, నీరు, అగ్ని, భూమి, ఆకాశం ప్రస్తుత కాలంలో మానవుని ఎదుగుదలకు చాలా అవసరమని కానీ మానవుడు పంచ బూతాలను తన పురోగతికి అనుగుణంగా కలుషితం చేస్తున్నాడని ఆందోళన వ్యక్తం చేశాడు. దీనివల్ల జీవరాశి అనేక రోగాలబారినపడి జీవితాన్ని కోల్పోతుందన్నారు. ప్రస్తుతం మనకు లభిస్తున్న గాలి, నీరు కలుషితమైందని వీటి వల్ల మానవులకు సంబవించే రోగాల గురించి ఉదహరించారు. ప్రస్తుతం మానవుడు రోగాల నుంచి కాపాడుకోవడానికి ఎక్కువ మొక్కలను సహజసిద్ధంగా పెంచాలన్నారు. సహజంగా లభించే ఆహారపదార్థాలను బుజించాలని కలుషిత రహిత ప్రపంచాన్ని చూడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.సద్దా శివప్రసాద్ మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం


Fri, 10 November 2017
epaper.prajasakti.com//c/23592242


[redacted]

## ప్రకృతి మానవాళికి ప్రాణాధారం




మాట్లాడుతున్న ఎంసీవీ ప్రసాద్

**కురబలకోట:** మనిషి స్వార్థం కోసం ప్రకృతిని వాడుకోవడం వల్లే వాతావరణం కాలుష్యమవుతోందని మదనపల్లెకు చెందిన ప్రకృతి వనం వ్యవస్థాపకుడు ఎంసీవీ ప్రసాద్ ఆందోళన వ్యక్తం చేశారు. 'మూవింగ్ టువర్డ్స్ ది నేచర్'పై గురువారం అంగళ్లు మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ ప్రకృతిపై ఆధారపడి ఎన్నో జీవరాశులు బతుకుతున్నాయని, కానీ ప్రకృతి వనరులను మనుషులు తమ పురోగతికి అనుగుణంగా వాడుకుంటూ కలుషితం చేస్తున్నారన్నారు. దీని వల్ల వివిధ రోగాల బారినపడి మనిషి సతమతం అవుతున్నాడన్నారు. ప్రకృతి సమతుల్యతకు, కాలుష్య నియంత్రణకు చెట్లు పెంచడమే ఏకైక మార్గమన్నారు. కాలుష్య నివారణ కార్యక్రమాల్లో విద్యార్థులు భాగస్వాములు కావాలన్నారు.


సాక్షి
Fri, 10 November 2017
epaper.sakshi.com//c/23591332